
అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 17, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :34 | పేజీలు :04

## హరిబాబుకు హాని తలపెట్టొద్దు

- ఆయనకు ఎలాంటి ప్రమాదం జరిగినా పోలీసులదే బాధ్యత
- వెంటనే కోర్టులో హాజరుపర్చాలి
- భార్య కొత్త అనూష వేడుకోలు

04



## రాజీవ్ యువ వికాసం షురూ..

- కొత్త పథకానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం
- నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు
- 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో రాయితీ రుణాలు
- అర్హతలు, ఎంపిక విధానం వివరాలన్నీ ఆన్‌లైన్‌లో..

03

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

తెలంగాణ పాలిటిక్స్‌లో ఇంట్రెస్టింగ్ సీన్

సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ

03



## అమెరికాలో రోడ్డు ప్రమాదం

రంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మృతి

ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తింపు

02



మృతులు ప్రగతి రెడ్డి (35), కుమారుడు హార్వీన్ (6), అత్త సునీత

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణవాసులు మృతి చెందారు. మృతుల స్వస్థలం రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం టేకులపల్లి. మృతులు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుమార్తె ప్రగతి రెడ్డి (35), కుమారుడు హార్వీన్ (6), అత్త సునీత (56)గా గుర్తించారు. ప్రగతిరెడ్డి భర్త రోహిత్ రెడ్డి, 9 నెలల చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

-అక్షరదర్బార్, రంగారెడ్డి

# యథేచ్ఛగా అక్రమ రిజిస్ట్రేషన్లు

- ఇవాళ ఒక్కరోజే 22 ఫైళ్లు క్లియర్ !
- హన్మకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ఇష్టారాజ్యం
- డాక్యుమెంట్ రైటర్‌తో కలిసి దందా !
- నిబంధనలకు విరుద్ధంగా క్రయవిక్రయాలు
- అక్షరదర్బార్ చేతికి అక్రమ రిజిస్ట్రేషన్ల చిట్టా..
- మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

హన్మకొండలోని వడ్డేపల్లిలో గల రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ ఓ సబ్ రిజిస్ట్రార్ ఇష్టారాజ్యంగా నాన్ లేఅవుట్ల రిజిస్ట్రేషన్ చేపడుతున్నారు. అక్రమార్జన కోసం కార్యాలయంలో పనిచేసే ఓ డాక్యుమెంట్ రైటర్‌తో కలిసి వసూళ్ల దందాకు తెరలేపినట్లు తెలుస్తోంది. నాన్ లేఅవుట్‌లలో రిజిస్ట్రేషన్ చేయకూడదంటూ ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ సదరు సబ్ రిజిస్ట్రార్ దొడ్డి దారిన తంతు పూర్తి చేస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే ఇవ్వాళ ఒక్క రోజే సుమారు 22 అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగిపోయినట్లు సమాచారం. డీల్ ప్రకారం సదరు యజమానుల నుంచి డాక్యుమెంట్ రైటర్ ద్వారా సబ్ రిజిస్ట్రార్ భారీ మొత్తంలో ముడుపులు పుచ్చుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే సబ్ రిజిస్ట్రార్ అక్రమాల చిట్టా అక్షరదర్బార్ చేతికి చిక్కింది. నాన్ లేవుట్ ప్లాట్ల స్థలాలు ఏ మండలంలోనివి..? అక్రమ రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ కమిషన్ ఎంత ? పని చక్కపెడుతున్నందుకు డాక్యుమెంట్ రైటర్ పుచ్చుకునేది ఎంత..? పూర్తి వివరాలు రేపటి సంచికలో..

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి




# సభ ముందుకు కీలక బిల్లులు




- ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై చర్చ
- పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లు ఆమోదం
- ప్రభుత్వానికి విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు

03



తెలంగాణ శాసనసభలో కీలక బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చినట్లు ప్రకటించింది. ఎస్సీ వర్గీకరణ బిల్లును వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చట్టసభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును ఆ శాఖ మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితోపాటు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టగా సభ ఆమోదం పొందింది. అదేవిధంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. - అక్షరదర్బార్, హైదరాబాద్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక


## ప్రజావాణికి గైరాజరైన

# అధికారులపై చర్యలు

### షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏవోను ఆదేశించిన కలెక్టర్



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు.
ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు.
అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు.
అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు.
కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు.మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాద వశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు.
భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్ మేనేజర్ తప్పిదం వల్ల అట్టి రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డీఎంకు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం చేపట్టిన తనకు నీటి సౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీళ్లు తేవాల్సిన పరిస్థితి వచ్చిందని కావున తనకు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కి ఎండార్స్ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాల నిధులను హోల్డులో పెట్టొద్దు

కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు భరోసా వంటి నిధులు చెల్లింపు చేయకుండా ఎందుకు హోల్డ్ పెట్టారు, హోల్డ్ పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు? మీపై పిర్యాదు చేస్తాను అంటూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘోరి కొత్తపల్లి తెలంగాణ బ్యాంక్ మేనేజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఘోరి కొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్ కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

- రంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మృతి
- ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తింపు



అక్షరదర్బార్, రంగారెడ్డి: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు తెల ంగాణ వాసులు మృతి చెందారు. మృతుల స్వస్థలం రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం టేకులపల్లి. మృతులు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుమార్తె ప్రగతి రెడ్డి (35), కుమారుడు హార్విన్ (6), అత్త సునీత (56)గా గుర్తించారు. ప్రగతిరెడ్డి భర్త రోహిత్ రెడ్డి, 9 నెలల చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అమెరికా ఫ్లోరిడాలో ఈ ప్రమాదం ఉదయం 3 గంటలకు జరిగింది. కారు, ట్రక్కును బలంగా ఢీకొనగా ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో కారును ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి నడుపుతున్నట్లు బంధువులు తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాల నుంచి రోహిత్ రెడ్డి అమెరికాలో నివాసం ఉంటున్నారని సన్నిహితులు తెలిపారు. మృతదేహాలను భారతదేశానికి తీసుకురావడం ఇబ్బందికరంగా ఉండడంతో కుటుంబ సభ్యులే మధ్యాహ్నం అమెరికాకు బయలుదేరినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడక ఈశ్వర్ కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు. ఈనెల 7న ఈశ్వర్ తల్లి మల్లక్క అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం ఈశ్వర్ నివాసానికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులు సోదరులు తడక శంకరయ్య, తడక ఇంద్రసేన, తడక ఈశ్వర్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ను పరామర్శించారు.

## మరణించిన కౌలు రైతుకు ఎక్స్ గ్రేషియా చెల్లించండి

అక్షర దర్బార్,కాటారం మండల కేంద్రానికి చెందిన రామిళ్ల మల్లయ్య అనే కౌలు రైతు 2019లో పంటలు సరిగా పండక, దిగుబడి రాక, ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కౌలు రైతు ఆత్మహత్య కింద ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఇటీవల మృతుని కుటుంబం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి విన్నవించుకోగా.. మృతుడి పేరిట ఎక్స్రేషియా లిస్టు వచ్చిందని కానీ.. ఆ లిస్టులో ఇతరుల పేర్లు అధికారులు యాడ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## కేశవాపురంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



శ్రీవారి మూలవిరాట్ ను తీసుకొస్తున్న అర్చకులు, కంది కుటుంబ సభ్యులు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలంలోని కేశవాపురం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న 19వ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటితో ఘనంగా బొగిసాయి గ్రామానికి చెందిన సందీప్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు నేటితో 19 సంవత్సరాలు పూర్తి కావడంతో నిర్వహించే ఈ ఉత్సవాలు నేడు అశేష భక్తజన సందోహం మధ్య వేద పండితుల మంత్రం నడుమ ఘనంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ముగింపు పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కంది పూలమ్మ తిరుపతిరెడ్డి దంపతులు ఆలయ చైర్మన్ కంది సరళ జితేందర్ రెడ్డి కంది కృష్ణవేణి మనోహర్ రెడ్డి దంపతులు కంది శ్రేయ రెడ్డి అభినవ్ రెడ్డి గారితో పాటు రేకంపల్లి గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు వెంకటేశ్వర స్వామి ఊరేగింపుతో ముగింపు పలికారు

## అన్ని పార్టీలకు ధన్యవాదాలు



అక్షర దర్బార్ మల్హర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం కొయ్యూరు కేంద్రంలో జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరిసమ్మయ్య మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన 75 ఏళ్లుగా బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదు. స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42 శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి వర్గానికి బీసీ బిల్లు ప్రవేశపెట్టిన పొన్నం ప్రభాకర్ గారికి ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్. ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి పార్టీల ప్రజాప్రతినిధులకు బీసీ బిల్లు కు బీసీ సంఘాలు పోరాటం చేసినబీసీ సంఘాలు అన్నిటికీ సహకరించిన మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## నూతన వధూవరులకు ఆశీర్వాదం

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని రాజ్యతాండలో జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులు బానోతు స్వప్న–తిరుపతిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో నర్సంపేట. ఏఎంసీ డైరెక్టర్ దంజ్య నాయక్ ,క్లస్టర్ ఇంచార్జి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల సీనియర్ నాయకులు అజ్మీర తిరుపతి, మండల యూత్ నాయకులు ఇజ్జగిరి నరేష్,గ్రామ సీనియర్ నాయకులు బానోతు పీరయ్య,అజ్మీర తిరుపతి,భూక్య గోపి,బానోతు రాజు,నరేందర్ లు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో తీన్మార్ మల్లన్న భేటీ

- తెలంగాణ పాలిటిక్స్ లో ఇంట్రెస్టింగ్ సీన్
- సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ



అక్షరదర్బార్, హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్తో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ అయ్యారు. కేటీఆర్తో పాటుగా.. మాజీ మంత్రి హరీష్ రావుతో మల్లన్న సమావేశయ్యారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అంశంపై చర్చించేదుకు అసెంబ్లీ ఆవరణలో మల్లన్న వారితో సమావేశం అయినట్లు తెలిసింది. ఈమేరకు ఇతర బీసీ నేతలతో కలిసి మల్లన్న కేటీఆర్కు మెమొరాండం అందించారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్కు వ్యతిరేకంగా మల్లన్న సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పెద్ద ఎత్తున అవినీతి చేశారని ఆరోపించారు. ఈ క్రమంలో జైలుకు కూడా వెళ్లారు. తాజాగా.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో సమావేశవడంతోసోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు తీన్మార్ మల్లన్న ప్రయత్నిస్తున్నాడని కొందరు పోస్టులు పెడుతున్నారు. అయితే అలాంటిదేమీ లేదని.. బీసీలకు న్యాయం చేసేందుకే కేటీఆర్ను కలిసినట్లు ఆయన అభిమానులు కౌం టర్ పోస్టులు పెడుతున్నారు. కాగా.. తీన్మార్ మల్లన్నను ఇటీవల కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

# రాజీవ్ యువ వికాసం షురూ..

- కొత్త పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు
- 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో రాయితీ రుణాలు
- అర్హతలు, ఎంపిక విధానం వివరాలన్నీ ఆన్ లైన్ లో..

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు నేటి నుంచి దరఖాస్తుల ప్రారంభం అయ్యాయి. ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ కోసం సంక్షేమ కార్పొరేషన్లు నోటిఫికేషన్లు జారీ చేశాయి. యువత ఈనెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సంక్షేమశాఖలు సూచించాయి. స్వయం ఉపాధి పథకాలు అమలు చేసేందుకు ఇప్పటికే సంక్షేమశాఖలు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జూన్ 2వ తేదీన దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో సర్కారు రాయితీ రుణాలను మంజూరు చేయనుంది. ఈ పథకం అర్హతలు, ఎంపిక విధానం వివరాలన్నీ https://tgobmms.cgg.gov.in పోర్టల్లో పొందుపరిచినట్లుగా బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యబట్టు వెల్లడించారు.

# సభ ముందుకు కీలక బిల్లులు

- ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై చర్చ
- పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లు ఆమోదం
- ప్రభుత్వానికి విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు




అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో కీలక బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చినట్లు ప్రకటించింది. ఎస్సీ వర్గీకరణ బిల్లును వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చట్టసభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును ఆ శాఖ మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితోపాటు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టగా సభ ఆమోదం పొందింది. అదేవిధంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## ఎవరికీ వ్యతిరేకం కాదు

తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికిపొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణ త్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

## అసెంబ్లీ ముట్టడికి యత్నం..

అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయ డంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్, విద్యార్థి సంఘాల కార్యకర్తలు యత్నించారు. ఈ నిర్ణయం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు అసంతృప్తితో నినాదాలు చేస్తూ అసెంబ్లీలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో పోలీసులు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అదే సమయంలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ముందుగా అంచనా వేసిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

# అభివృద్ధి నిధులు మంజూరు చేయండి



అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సోమవారం మాసాబ్ ట్యాంక్లోని డిసిసిపి భవనంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొర్రూరు మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు తక్షణ నిధుల అవసరముందని తెలిపారు. రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, స్మార్ట్ లైటింగ్ వంటి అంశాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరముందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు సానుకూలంగా స్పందిస్తూ, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# ఆయిల్ పామ్ సాగు.. లాభాలు బాగు..



- రూపిరెడ్డిపల్లిలో కోతకు వచ్చిన పంట
- టన్ను రూ.20850 కొనుగోలు చేసిన సువెన్ ఆగ్రో కంపెనీ

అక్షర దర్బార్,రేగొండ: ఆయిల్ పామ్ పంట కోతకు వచ్చింది. టన్ను కు రూ.20850 చెల్లించి సువెన్ ఆగ్రో ఇండస్ట్రీ సోమవారం కొనుగోలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందచేసి ప్రతిష్ఠాత్మకంగా రైతులతో ఆయిల్ పామ్ పంటను సాగు చేయించారు. రూపిరెడ్డి పల్లి గ్రామంలో మొదటగా ఆయిల్ పామ్ ఆరు ఎకరాలలో నాటిన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పంట మూడేళ్ల ఐదు నెలలకు కోతకు వచ్చింది. దీంతో ఒప్పందంలో భాగంగా మొక్కలను అందించిన సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధులు పంట చెను వద్దకు వచ్చి కొనుగోలు చేశారు. అత్యధిక ధరకు కొనుగోలు చేయడంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు. కూలీల ఖర్చు లేకుండా ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం లాభదాయకంగా ఉందని రైతు పేర్కొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయండి

## సైకాలజిస్ట్ పోగు అశోక్



అక్షర దర్బార్, శాయంపేట : పదో తరగతి పరీక్షలను విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచించారు. నేను బాగా చదవగలను, నేను పరీక్షలను బాగా రాయగలను, నాకు మంచి ఫలితాలు వస్తాయి, అనే ఆశావాహ దృక్పథంతో, మీ మీద మీకు నమ్మకం కలిగి ఉండాలని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి ఆసక్తితో చదవడం వల్ల అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. విద్యార్థులు 9391117100, 9440890073 ఫోన్ నెంబర్లను సంప్రదించి తమ ఒత్తిడిని, భయాన్ని తొలగించుకోవచ్చు అని సైకాలజిస్ట్ పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇంటి వద్దకే సీతారాముల తలంబ్రాలు

అక్షర దర్బార్, నర్సంపేట: టీజీఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వారా భక్తుల ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. సోమవారం నర్సంపేట ఆర్టీసీ మేనేజర్ కార్యాలయంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండు యందు గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు సంప్రదించి బుక్ చేసుకోవాలని సూచించారు. కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నరేందర్ మరియు కార్గో ఏజెంట్స్ వద్ద రూ.151 చెల్లించి బుకింగ్ రసీదు పొందాలన్నారు. కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. భద్రాచలం శ్రీ సీతా రాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కోసం 9154298763, 9704991357 నంబర్లను సప్రదించగలరని సూచించారు.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

# సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టొద్దు
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య




ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధితశాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 76 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ .. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్‌లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

# హరిబాబుకు హాని తలపెట్టొద్దు

- ఆయనకు ఎలాంటి ప్రమాదం జరిగినా పోలీసులదే బాధ్యత
- వెంటనే కోర్టులో హాజరుపర్చాలి
- భార్య కొత్త అనూష వేడుకోలు



అక్షరదర్బార్, వరంగల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన రాజలింగమూర్తి హత్య కేసులో ఏ-8 నిందితుడిగా ఉన్న కొత్త హరిబాబును వెంటనే కోర్టులో హాజరుపరచాలని అతడి భార్య కొత్త అనూష ప్రభుత్వాన్ని కోరారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ.. కొత్త హరిబాబును సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఈ విషయాన్ని హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అంగీకరించినట్లుగా ఆధారాలు మా వద్ద ఉన్నాయన్నారు. అయితే అదుపులోకి తీసుకొని రోజు గడుస్తున్న ఇప్పటి వరకు హరిబాబును కోర్టులో ప్రవేశపెట్టకుండా పోలీసులు ఆలస్యం చేస్తుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అనూష ఆరోపించారు. నా భర్త కొత్త హరిబాబుకు ఎలాంటి ప్రమాదం జరిగినా పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందని, స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకే ఇదంతా జరుగుతుందన్నట్లుగా అనుమానం ఉందని ఆరోపించారు. హరిబాబును గణపురం పోలీస్ స్టేషన్లో ఉంచారని, ఎవరిని లోపలికి రానీయకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే కోర్టుకు హాజరుపరిచేలా చూడాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులమంతా కలిసి గణపురం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని కొత్త అనూష హెచ్చరించారు.

# ఫొటోగ్రఫీ చరిత్ర గొప్పది

- వెయ్యి మాటల కన్నా ఒక్క ఛాయాచిత్రం గొప్పది
- పత్రికల్లో పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫొటోలే..
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- ఉత్తమ ఫొటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫొటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని, ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ప్రైవేట్ గా ఫొటో కెమెరాలు కొనుగోలు చేసిన ఘనత హైదరాబాద్, త్రిపుర సంస్థానాలకే దక్కిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫొటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వెయ్యి మాటల కన్నా ఒక్క ఫొటో ఎంతో గొప్పదన్నారు. పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫొటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. చరిత్రలో రికార్డుగా ఉండిపోయేది ఫొటోలే అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని, కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని, భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ, ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కె.ఎన్.హరి పాల్గొన్నారు.






# ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో నూతన, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదుచేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు సూచనలు చేశారు. సమావేశంలో ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ సిరంగి విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి నేహాల్, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్, సయ్యద్ ఫైజుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో టోర్నడోల బీభత్సం

- 32 మంది మృతి, అనేక మందికి గాయాలు

అక్షర దర్బార్, నెట్ వర్క్ : అమెరికాలో టోర్నడోలు విరుచుకుపడ్డాయి. మధ్య, దక్షిణ అమెరికాలో సంభవించిన తుపానులు, టోర్నడోల కారణంగా 32 మంది ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. బలమైన గాలుల కారణంగా పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. టోర్నడోల ధాటికి కాన్సాస్‌లో 50 కి పైగా వాహనాలు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది మరణించారు. తీవ్రమైన దుమ్ము తుపాను సమయంలో వెలుతూరు తక్కువగా ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. మిస్సిస్సిప్పిలో ఆరుగురు మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు.

# కాంగ్రెస్ పతనం మొదలైంది

- నిర్బంధంలో సీఎం సభ జరిపారు
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



అక్షరదర్బార్, హన్మకొండ: కాంగ్రెస్ పతనం మొదలైందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. నిర్బంధంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ నిర్వహించారని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఇవాళ హన్మకొండలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రులు వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి వస్తే మాపై ఎటువంటి నిర్బంధాలు కొనసాగేవో నిన్న కూడా అలాంటి నిర్బంధాలే ఎదురయ్యాయన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గం అంతా అక్రమ అరెస్టేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ శ్రేణులను, మా నాయకుడు రాజయ్యను అరెస్టులు చేశారన్నారు. సైకోలాగా, చిల్లర మాటలు, చిత్తశుద్ధిలేని మాటలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని మండిపడ్డారు. వంద ఎలుకలన్ని తిన్న పిల్లిలాగా కడియం నిన్నటి సభలో ఏమీ తెలియనట్టు నిల్చున్నాడు... వారి తీరు స్టూడెంట్ ముందు లెక్చరర్ నిల్చున్నట్టు ఉంది... పైగా కడియం శ్రీహరి విలువల గురించి మట్లాడుతారు అంటూ విమర్శించారు. రేపు స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు ఖాయమని, ప్రజలు నీకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, నీ అహంకారాన్ని అణిచి వేసేందుకు ఎదురు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915